నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# నాగర్‌కర్నూల్

సోమవారం 11 డిసెంబర్ 2023
MONDAY, DECEMBER 11, 2023
NAGARKURNOOL
పేజీలు : 8
PAGES



బ్రహ్మోత్సవాలకు సిద్ధమైన అయిజ మండలంలోని కొత్తపల్లి వరాహాంజనేయస్వామి ఆలయం

# ఆంజనేయా.. కరుణించవయ్యా!

- వరాహాంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు వేళాయే..
- రేపటి నుంచి కొత్తపల్లిలో వేడుకలు
- 12న ప్రభోత్సవం, 13న రథోత్సవం
- 14న అంతర్రాష్ట్ర న్యూ కేటగిరీ బండలాగుడు, 15వ తేదీన ఓపెన్ కబడ్డీ పోటీలు

సెంటర్ స్ప్రెడ్‌లో..



సెంటర్ స్ప్రెడ్‌లో..

వనపర్తి మార్కెట్ యార్డులో అమ్మకానికి వచ్చిన వేరుశనగ

# కొనుగోళ్ల సందడి

- ఈ ఏడాది ముందే చేతికొచ్చిన వేరుశనగ పంట
- అధిక దిగుబడి, ధరతో రైతులు ఖుషి
- క్వింటాకు సరాసరిగా రూ.7వేలకు పైగా పలుకుతున్న ధర
- వనపర్తి మార్కెట్‌కు పక్షం రోజుల్లో 15 వేల క్వింటాళ్లు
- జిల్లాలో 30 వేల ఎకరాల్లో పంట సాగు
- కళకళలాడుతున్న మార్కెట్‌యార్డులు

ప్రతి ఏడాది జనవరి మాసంలో రావాల్సిన వేరుశనగ పంట ఈ సారి నెల ముందుగానే చేతికొచ్చింది. దీనికితోడు పంట కూడా పుష్కలంగా పండడం, ధర కూడా అధికంగా ఉండడంతో రైతులు ఖుషీ అవుతున్నారు. ప్రస్తుతం క్వింటాకు రూ.6,377 మద్దతు ధర ఉండగా.. మార్కెట్‌లో దాదాపు రూ.వెయ్యి వరకు అధికంగా పలుకుతున్నది. రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశముందని రైతులు చెబుతున్నారు. రూ.7 వేల నుంచి రూ.8 వేల వరకు ధర పలుకుతుండడంతో అన్నదాతలు సంబురంగా ఉన్నారు. వనపర్తి జిల్లాలో మొత్తం 30,133 ఎకరాల్లో వేరుశనగ సాగు చేయగా, పక్షం రోజుల్లోనే దాదాపు 15వేల క్వింటాళ్ల వరకు విక్రయానికి వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. స్థానికంగా ఉండే మిల్లర్లు మాత్రమే టెండర్లలో పాల్గొంటున్నారు. మార్కెట్‌కు నిత్యం పది వేల బస్తాలు వస్తే.. బయటి ప్రాంతాల నుంచి వ్యాపారులు వచ్చే అవకాశం ఉన్నది. అలా జరిగితే ధర భారీగా రానున్నది. వేరుశనగ తోపాటు వరి పంట కూడా వస్తుండడంతో ధాన్యపురాసులతో మార్కెట్ యార్డు కళకళలాడుతున్నది.

- వనపర్తి, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ)





నిత్యానందస్వామి జీవ సమాధి

# కోర్కెలు తీర్చే నిత్యానందస్వామి

- మహిమ గల స్వామిగా ప్రసిద్ధి
- కార్తీక అమావాస్య రోజున ఆరాధన
- నేటి నుంచి 64వ ఆరాధనోత్సవాలు
- మూడు రోజులపాటు నిర్వహణకు ఏర్పాట్లు

8

# మార్మోగిన గోవిందనామస్మరణ

- కొనసాగుతున్న కురుమూర్తి జాతర
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- నైవేద్యాలు సమర్పణ
- కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం



కురుమూర్తి స్వామిని దర్శించుకునేందుకు క్యూలైన్‌లో బారులుదీరిన భక్తులు

5

# వరి కొయ్యలు.. కాలిస్తే అనర్థాలు

- రైతులకు అవగాహన లేమి..
- కలియదున్నితేనే లాభం
- అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు